# పేదోడి సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం

–ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే







శనివారం 4 జూలై 2026 పేజీలు : 8


# జూపల్లి తోకముడిచారు..
## సీఎం లెక్కలకే, మంత్రి మాటలకే
# పొంతన లేదు

- మాజీ మంత్రి హరీష్ రావు
- అప్పుల లెక్కలపై కాంగ్రెస్‌లో సమన్వయ లోపం.. జూపల్లి లేఖతో కాంగ్రెస్ గుట్టు రట్టు
- వినాయకుడి సాక్షిగా మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుంది.. ప్రజలే చెబుతున్నారు
- సింగూరు ప్రాజెక్టు మరమ్మతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం: తీవ్ర అసంతృప్తి
- సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోతే బీఆర్ఎస్ పాదయాత్రలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మంత్రుల అబద్ధాలను ఎండకట్టిన మాజీ మంత్రి హరీష్ రావు. శుక్రవారం సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... జూపల్లి కృష్ణారావు మళ్లీ ప్రెస్ మీట్ పెట్టిండని, నిన్న వాళ్లు గోల్ కొడుదాం అనుకుంటే - మిగతా3లో



# సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



## రూ.40 కోట్లతో రహదారుల
# అభివృద్ధికి శ్రీకారం

సంగుపేట--
పోతిరెడ్డిపల్లి--
ఎస్.ఇటిక్యాల్
ముదిమాణిక్యం
గ్రామాలకు
మెరుగైన రోడ్లు



# జూపల్లి తోకముడిచారు.. సీఎం లెక్కలకే, మంత్రి మాటలకే పొంతన లేదు

-మొదటిపేజీ తరువాయి

సెల్ఫ్ గోల్ అయిపోయిందన్నారు. అందుకే డ్యామేజ్ కంట్రోల్ మొదలు పెట్టారని అందులో కూడా పప్పులో కాలు వేసిరన్నారు. మొన్న సవాల్ విసిరి నిన్న తోక ముడిచి నాకు వాట్సాప్ లో ఒక ఉత్తరం పెట్టిండని తెలిపారు. పూటకో సవాలు.. రోజుకో అడ్రస్ లెక్క ఉంది జూపల్లి సంగతి. మొదలేమో తెలంగాణ భవన్ అన్నడు.. తర్వాత అమరవీరుల స్థూపం అన్నడు.. ఇప్పుడేమో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అంటుండని విమర్శించారు. ముందు నన్ను, కేటీఆర్‌ను చర్చకు రమ్మన్నాడు.. ఇప్పుడు కేసీఆర్‌ను రావాలంటున్నారని. 2023 డిసెంబర్ నుండి 2026 జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తెచ్చిన అప్పు రూ. 1,86,087 కోట్లు అయితే.. ఆయన నాకు రాసిన ఉత్తరంలో రూ. 1,77,058 కోట్లు అని చెప్పారని, మరి ఆ 10 వేల కోట్లు ఎక్కడికి పోయినయని ప్రశ్నించారు. మార్చి 18, 2026 నాడు అసెంబ్లీలో నేను గట్టిగా నిలదీస్తే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వం 27 నెలల్లో చేసిన అప్పు రూ. 3,47,294 కోట్లు అని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ఇందులో ఏది నిజం అని అన్నారు. 4 నెలల కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది నిజమా? మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పింది నిజమా? అంటే ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? పాలమూరు బిడ్డవైతే.. పౌరుషం ఉంటే, చీము నెత్తురు ఉంటే వెంటనే రాజీనామా చెయ్యి జూపల్లి అని డిమాండ్ చేశారు. మొత్తం మీ క్యాబినెట్ ను కూసోబెట్టి నిండు అసెంబ్లీలో బీఆర్ఎస్ చేసిన అప్పు 4 లక్షల కోట్లే అని నిరూపించిన, మీ అబద్ధాలను కడిగి పారేసిన అని గుర్తు చేశారు. ఇప్పుడేదో వచ్చి చర్చిద్దాం అంటున్నవ్, అప్పుడు నేను సవాల్ చేస్తే అసెంబ్లీలోనే తలలు కిందవేసుకోని సప్పుడు చేయలేదని సీనియర్ మంత్రి అంటూనే మీ క్యాబినెట్ ఎంత అప్పు చేసిందో తెల్వదా అని ప్రశ్నించారు. కాగ్ రిపోర్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 4.15 లక్షల కోట్లు అని అసెంబ్లీలో చెప్పింది. నేను చెప్పింది, కాగ్ చెప్పింది ఒక్కటే అన్నారు. అబద్దాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. జూపల్లి నేను అసెంబ్లీలో మాట్లాడిన వీడియో, రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో, ఆర్బీఐ లెక్కలు మీకు వాట్సప్ లో పంపుతున్నా చదువుకో.. చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆశీర్వాదంతో సదాశివపేట నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా నిధులు తీసుకువచ్చామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో మంజూరైన ఎస్డీఎఫ్ నిధులను కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అదే విధంగా సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును అటకెక్కించి సంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఏడు మండలాల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. సంగమేశ్వర ప్రాజెక్టు గురించి, బసవేశ్వర ప్రాజెక్టు గురించి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా మాట్లాడారా? జిల్లాకు చెందిన మంత్రి ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదు? మీ నియోజకవర్గాల్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు ఇస్తే, జిల్లాకు, రైతులకు ఉపయోగపడే సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదన్నారు. తక్షణమే ఈ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం వచ్చిన వెంటనే కేసీఆర్ తో మాట్లాడి రెండు రోజుల్లోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేవాళ్లం అని, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ రోడ్డెక్కితే తప్ప ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికే రైతులకు రావాల్సిన సుమారు రెండు కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. జిల్లాకు రావాల్సిన ఆ నిధులు ఇప్పటికీ ఎందుకు విడుదల చేయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని, సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతు చేస్తాం అని చెప్పి ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సింగూరు ప్రాజెక్టు సంగారెడ్డి జిల్లాకే కాదు, హైదరాబాద్‌కు తాగునీరు అందించే కీలకమైన ప్రాజెక్టు, ఇప్పటికైనా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు ఉన్న భూములనే లాక్కుంటోందన్నారు. ఒక్క సంగారెడ్డిలోనే 700 ఎకరాలు, రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కునే కుట్ర జరుగుతోందని, ఎకరం రూ. 3 కోట్లు ఉంటే రూ. 40 లక్షలు ఇస్తామని గిరిజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2500, వృద్ధులకు రూ. 4 వేలు పెన్షన్, ఫీజు రీయింబర్స్ మెంట్, పీఆర్సీ.. ఇలా ఏ ఒక్క హామీని రేవంత్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో హడావుడి చేస్తున్న ప్రభుత్వం మల్లన్నసాగర్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు, మూసీకి నీళ్లు వెళ్తున్నాయంటే అది కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషే అన్నారు. మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు పెద్ద దిక్కుగా మారిందంటే అది కేసీఆర్ చలువే అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యంజి (ఎన్ఆర్ ఇజిఎస్) నిధుల నుండి సిసి రోడ్డు పనులు ప్రారంభం

**జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహ రెడ్డి**





**జహీరాబాద్, జూలై 03(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మండలం దిడిగి గ్రామంలో ఎంజీ ఎన్ఆర్ ఇజిఎస్ (బీ=జు+రూ) నిధుల నుండి సి సి రోడ్డు సాంక్షన్ కాగా కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించి అనంతరం దిడిగి గ్రామా నికిచెందిన బ్యాగరీ బుజ్జమ్మకు సంబంధించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి అదే విధంగా ఆనేగుంట గ్రామం ఊరడి లక్ష్మికి సంబంధించి న ఇందిరమ్మఇంటిని ప్రారంభించి జహీరాబాద్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహా రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కల నిజ మవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా బీదల పక్షపాతి రైతుల పక్షపాతి అన్నారు. గుడిసె లేని గ్రామాలుగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజలకల నెరవేరుస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి సీనియర్ నాయకులు కే. నర్సింలు సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్ అనే గుంట సర్పంచ్, పి.నరేష్ కుమార్ దిడిగి సర్పంచ్ జగదాంబ సోమశేఖర్ డిప్యూటీ సర్పంచ్ సురేష్ ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి మైనుద్దీన్ పటేల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి పునర్నిర్మాణానికి శ్రీకారం,,





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 03:** శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీలో ఉన్న అతి పురాతన హనుమాన్ మందిరం శిథిలా వస్థకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణ పనులకు స్థానికులు శ్రీకారం చుట్టారు.గ్రామ పెద్దలు, కాలనీ వాసులు,భక్తులు దాతల సహకారంతో ఆలయాన్ని నూతనంగా నిర్మించాలని నిర్ణయించి పనులు ప్రారంభిం చారు. ఆలయ పునర్నిర్మాణం పూర్తయితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు,దాతలు తమ వంతు సహకారం అందించి ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ గౌడ్,రామా గౌడ్,అంజాగౌడ్, సత్తయ్య,బిక్షపతి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీతో వరుసగా రెండో రోజు నీటి సరఫరా నిలిపివేత

**స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి**



**అందోలు, (ప్రజాజ్యోతి):** పెద్దరెడ్డిపేటలోని 90 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి రాయపహాడ్ 1200 కేఎల్ ఓహెచ్‌బీఆర్‌కు నీటిని తరలించే 1100 మిల్లీమీటర్ల డీఐ ట్రంక్ మెయిన్ పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీ కారణంగా అందోల్--జోగిపేట మున్సిపాలిటీలో శనివారం (జూలై 4) కూడా తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రకటించారు.

పైప్‌లైన్ మరమ్మతు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలు, వార్డుల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

ప్రజలు అవసరమైన మేరకు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఈ ఒక్కరోజు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి చేసింది. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే యథావిధిగా నీటి సరఫరా పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

## ప్రారంభమైన రాజగోపుర పూజలు..! ప్రారంభోత్సవం.. ఏర్పాట్లు పూర్తి



**జహీరాబాద్, జూలై 03(ప్రజా జ్యోతి న్యూస్)** ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహా రాజ్ ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన రాజ గోపుర ప్రారంభోత్సవ పూజలు శాస్త్రోక్తంగా ప్రారంభ మయ్యా యి. శుక్రవారం సాయంత్రం విఘ్నేశ్వర ఆరాధన, పుణ్యాహవ చనం, ఋత్విక్ వరణం, మృత్తికా గ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, అంకురార్పణ, జలాధివాసం తదితర పూజా కార్యక్రమా లను భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. సాయంత్రం 7:25 గంటలకు ప్రారంభమైన యాగశాల యజ్ఞం రాత్రి 9:10 గంటల వరకు కొనసాగింది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాజగోపుర ప్రారంభోత్సవాలు ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహరాజ్, సిద్ధేశ్వరానందగిరి మహరాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. రాజ గోపుర నిర్మాణదాత హైదరాబాద్ నిజాంపేట్‌కు చెందిన కోలన్ సునీత భద్రారెడ్డి యజ్ఞం, పూజలు నిర్వహించనున్నారు. భక్తులకు ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు పర్య వేక్షిస్తున్నారు. ఆలయ పరిసరాలు మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చా రణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

## వివాహా వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



**జహీరాబాద్, జూలై 03( ప్రజా జ్యోతి న్యూస్ )** శుక్రవారం మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని అభిషేక్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఝరాసంఘం మండలం కొల్లూరు గ్రామం డా. ధన్ రాజ్ గౌడ్ సోదరి వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని ఈ సందర్భంగా వివాహబంధం తో ఒక్కటైన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుఖ సంతోషాల మధ్య కొనసాగా లని ఆకాంక్షించారు. అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలిసి అభినందనలు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ వివాహా వేడుకల్లో మాజీ సర్పంచ్ స్వామి దాస్, శంకర్ రెడ్డి, చెంగల్ జైపాల్, ఆంజనే యులు గౌడ్, సతీష్ గౌడ్, తుల్జారాం గౌడ్, సాయి కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నాగరాజ్ గౌడ్, పవన్ రాథోడ్, మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బొమగొండేశ్వర చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన జీఎస్ ప్రభాకర్ కురుమ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 3:** మహాత్మా బొమగొండేశ్వర చరిత్ర పుస్తకాన్ని శుక్రవారం నారాయణఖేడ్‌లో కురుమ సంఘం అధ్యక్షులు జీఎస్ ప్రభాకర్ కురుమ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎస్ ప్రభాకర్ కురుమ మాట్లాడుతూ..సమాజంలోని ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి, ముఖ్యంగా గొర్రెల పెంపకందారులైన కురుమల సంక్షేమానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహాత్మా బొమగొండేశ్వరుని జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కన్నడ భాషలో ఉన్న ఈ విలువైన గ్రంథాన్ని తెలుగులోకి అనువదించి తెలుగు పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చిన అనువాదకర్త పెద్దగొల్ల విఠల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి మహనీయుల జీవిత చరిత్రలు భావితరాలకు ఆదర్శంగా నిలిచి, సమాజానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనువాదకర్త పెద్దగొల్ల విఠల్, కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు అంజన్న, బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ పాల్గొన్నారు.

## కల్హేర్‌లో పోలీస్ స్టేషన్ ప్రారంభం.నికి వచ్చిన . అతిథులకు ఘనంగా సన్మానం. కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో




**కల్హేర్, జూలై 3 (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే, డీఎస్పీలకు ప్రత్యేక జ్ఞాపిక అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి. పోచయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ కోడి గంగారాం, ఉప సర్పంచ్ పి. మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వై. నరసింహారెడ్డి, ఎన్నం రవీందర్ రెడ్డి, సంగారెడ్డి, సర్దార్, బేగరి సాయిలు, చేనూరి భాస్కర్, చేనూరి అనిల్, ఎర్ర రవి, ఎం. తుకారాం, ఎం. వీరశెట్టి, బండారి సాయిలు తదితరులు పాల్గొని అతిథులను సన్మానించారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే జిల్లా మహాసభ లక్ష్యం

జూలై 9న సంగారెడ్డిలో జరిగే సమావేశానికి భారీగా తరలిరావాలని పిలుపు



**అందోలు (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ నెల 9న సంగారెడ్డిలోని టీఎన్‌జీవో భవనంలో జరిగే మహాసభకు అందోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలూకా ఉపాధ్యక్షుడు దాకూరి రాజేష్, కోశాధికారి గొర్లకాడి కుమార్ కోరారు. శు క్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, గృహాలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, అక్రిడేషన్ కార్డులు వంటి కీలక అంశాలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు ఈ మహాసభ వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహాసభ జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై సంఘీభావం తెలియజే యాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ ఘాతంతో గొర్రెలు మృతిచెందిన కాపరికి రూ.28 వేల పరిహారం. సర్పంచ్ కోడి గంగారం



**కల్హ ర్. 3.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి. ఆధ్వర్యంలో . లబ్ధిదారుడైన పుల్ల గంగారాంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.28 వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. గత సంవత్సరం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్ల వల్ల జరిగిన విద్యుత్ ఘాతంతో గంగారాంకు చెందిన సుమారు పది గొర్రెలు మృతి చెందాయి. అనంతరం పశువైద్య అధికారులు పంచనామా నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి పంపడంతో పరిహారం మంజూరైంది. ఈ కార్యక్రమంలో కల్హ ర్ సర్పంచ్ కోడి గంగారాం, ఉపసర్పంచ్ మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి. పోచయ్య, డి. తుకారాం, గైని దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు

# రూ.40 కోట్లతో రహదారుల అభివృద్ధికి శ్రీకారం

**అందోలు (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. సుమారు రూ.40 కోట్ల వ్యయంతో సంగుపేట చౌరస్తా నుంచి పోతిరెడ్డిపల్లి, ఎస్. ఇటిక్యాల్, ముదిమాణిక్యం పరిసర ప్రాంతాలతో పాటు పలు గ్రామాలను అనుసంధానించే రహదారి అభివృద్ధి పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.
తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ రహదారుల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు రైతులు, విద్యార్థులు, ప్రజలకు ప్రయాణం మరింత సులభతరం కానుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అందోల్--జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేరి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి, సంగుపేట సర్పంచ్ రామచంద్రారెడ్డి, అందోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజు, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్, మర్రి అరుణకుమారి, కల్పన హరికృష్ణ గౌడ్, శశిరేఖ అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ



సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని, ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.

## పేదోడి సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం

-ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 3: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని అంత్వర్ గ్రామానికి చెందిన మోహన్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మోహన్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు పక్కా గృహాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్న పటేల్, సంగు పటేల్, ప్రసన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 3:** సంగారెడ్డి పట్టణంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో ఏర్పాటు చేసిన జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, ఎలక్ట్రానిక్స్, గణితం, వినోదాత్మక విజ్ఞాన ప్రదర్శనలు, ప్రముఖ శాస్త్రవేత్తల వివరాలు, అంతరిక్షానికి సంబంధించిన ఫోటో గ్యాలరీ, శాటిలైట్ నమూనాలు, డైనోసార్ నమూనా, బొటానికల్ గార్డెన్, సమావేశ మందిరంలో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులను పరిశీలించి కలెక్టర్ అభినందించారు. జిల్లా సైన్స్ మ్యూజియంలో త్వరలోనే రోబోటిక్స్‌కు సంబంధించిన ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న సంచార విజ్ఞాన ప్రయోగశాల, సోహం రోబోటిక్స్, జన్య ఫౌండేషన్ సైన్స్ ల్యాబ్ కార్యక్రమాల గురించి అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సంచార విజ్ఞాన ప్రయోగశాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో అందుబాటులో ఉన్న సైన్స్ ప్రయోగశాలలను సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని అన్నారు. అదేవిధంగా పరిసరాల్లో లభ్యమయ్యే వస్తువులను ఉపయోగించి నిజజీవితానికి అనుసంధానించే విధంగా బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను సందర్శించదలిచిన పాఠశాలలు ముందస్తుగా జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డిని 63022 90235 ఫోన్ నంబర్ లో సంప్రదించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శంకర్, డీసీఈబీ కార్యదర్శి లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి పి. సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పడాల జ్ఞానేశ్వర్ రెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 3:** నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల జ్ఞానేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. కాంగ్రెస్ పార్టీ యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో సమన్వయంగా శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## కల్హేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎం. శ్రీనివాస్ గౌడ్



**కల్హేర్, జూలై 3 (ప్రజాజ్యోతి):** కల్హేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఎం. శ్రీనివాస్ గౌడ్ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు , నారాయణఖేడ్ ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువతకు ప్రాధాన్యత ఇస్తూ తనకు ఈ బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో సమన్వయంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.
బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎం. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# బీరంగూడ 'స్వధార్ హోమ్'లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ






సంగారెడ్డి ప్రజా జ్యోతి:జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల పిలుపు మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం బీరంగూడలోని 'స్వధార్ హోమ్' (బాధిత మహిళల ఆశ్రయ కేంద్రం) నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.?ఈ తనిఖీలో భాగంగా హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళలకు అందుతున్న వసతులు మరియు సేవలపై ఆమె ప్రత్యేక నిఘా పెట్టారు.ఆశ్రయ కేంద్రంలో మహిళలకు అందిస్తున్న వసతి, ఆహారం, పరిశుభ్రతను పరిశీలించారు.బాధితులకు అందుతున్న వైద్య సేవలు, కౌన్సెలింగ్ మరియు భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ?ఆశ్రయం పొందుతున్న మహిళలతో కార్యదర్శి నేరుగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి, ఎదుర్కొంటున్న సమస్యలు మరియు అవసరాలను తెలుసుకున్నారు.?బాధిత మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితుల హక్కులను పరిరక్షిస్తూ వారికి అవసరమైన న్యాయ సహాయం, కౌన్సెలింగ్ మరియు పునరావాస సేవలను సక్రమంగా అందించాలని స్పష్టం చేశారు.?ఉచిత న్యాయ సహాయం కోసం ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత సహాయం కావలసి వస్తే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డి ని సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు.

## 31 లక్షలతో వర్షపు నీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

నియోజకవర్గ ప్రజల రోడ్లు, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మోండా డివిజన్ లో31లక్షల 10 వేల రూపాయల అంచనా వ్యయంతో కొత్తగా వర్షపు నీటి పైప్‌లైన్ (రెయిన్ వాటర్ సీవరేజ్) నిర్మాణ పనులను శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు.అల్లాడి పెంటయ్య నగర్ లో 9 లక్షల 50 వేల వ్యయంతో 200 మీటర్ల మేర పైప్‌లైన్, డొక్కాలమ్మ టెంపుల్ ప్రాంతంలో. 9 లక్షల 10 వేల వ్యయంతో 200 మీటర్ల మేర పైప్‌లైన్, కుమ్మరిగూడలో12 లక్షల 50 వేల వ్యయంతో 250 మీటర్ల మేర మొత్తం 650 మీటర్ల పొడవున పైప్‌లైన్ పనులను ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ,గత కొంతకాలంగా వర్షాలు పడినప్పుడు ఈ ప్రాంతాలలో నీరు నిలిచిపోయి స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను గుర్తించి తక్షణమే నిధులు మంజూరు చేయించామని, నిర్దేశిత కాలపరిమితిలోగా, ఎలాంటి రాజీ లేకుండా అత్యంత నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయాలని అని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని, దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నవ కంటోన్మెంట్ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాననిఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## రెజ్లర్‌లకు మాజీమంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అండ

జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన రెజ్ల ర్ లకు మాజీమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అండగా నిలిచారు. ఈ నెల 10 వ తేదీ నుండి మూడు రోజుల పాటు హర్యానా రాష్ట్రం లోని రోహ్ తక్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ కెటగిరీలలో 10 మంది బాలికలు, 20 మంది బాలురు ఎంపికయ్యారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రెజ్లర్ లకు ట్రాక్ లు, షూస్, పోటీలకు వెళ్ళి వచ్చేందుకు రవాణా ఛార్జీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటాలని, గోల్డ్ మెడల్స్ తో తిరిగి రావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో నే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడల అభివృద్ధి కి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. వ్యాయామశాలల అభివృద్ధి కి అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వ్యాయామశాల ల నిర్వాహకులు సన్మానించారు. తమను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు రెజ్లర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షుడు సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అస్లాం, నసీర్ కూలకి, కాలియా, సలాం ఆమూది, కాలీద్ బామూస్, కోచ్ లు వైష్ణవి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## కల్హేర్‌లో ప్రధాన రహదారిపై ప్రమాదకర గుంత.. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**కల్హే ర్. 3.జూలై. ప్రజా జ్యోతి** కల్హేర్: బీబీపేట్ గ్రామంలోని నారాయణఖేడ్--మాసంపల్లి ప్రధాన రహదారిపై నీటి లీకేజీ మరమ్మతుల కోసం తవ్విన గుంత గత పది రోజులుగా పూడ్చకుండా వదిలేయడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ గుంత కారణంగా రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై భారీ వాహనాలతో పాటు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంత కారణంగా ఒకేసారి ఒక వాహనం మాత్రమే వెళ్లే పరిస్థితి నెలకొంది. ఎదురెదురుగా వాహనాలు వస్తే ప్రమాదం తప్పదని వాహనదారులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ రహదారి పక్కనే మూడు పాఠశాలలు, చిన్నారుల పాఠశాల కూడా ఉండటంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో మండల కేంద్రానికి వెళ్లే అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో ఈ గుంతను గమనిస్తున్నప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నీటి లీకేజీని వెంటనే అరికట్టి, గుంతను పూడ్చి రహదారిని యథావిధిగా పునరుద్ధరించాలని స్థానికులు నీటిపారుదల శాఖ, గ్రామ పంచాయతీ అధికారులను కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## పాఠశాల బస్సు డ్రైవర్ కోటి కు అభినందన వెల్లువ

**నరసరావుపేట :** పాఠశాల బస్సు డ్రైవర్ కోటి సమయస్ఫూర్తితో పెను ప్రమాదం తప్పింది. బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సమయంలో డ్రైవర్ కోటి అసాధారణ సమయస్ఫూర్తిని ప్రదర్శించి, విద్యార్థులందరినీ వెంటనే సురక్షితంగా బస్సు నుంచి బయటకు తరలించారు. అనంతరం ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు నీటిని ఉపయోగించి మంటలను అదుపులోకి తీసుకువచ్చి ప్రశంసనీయమైన సేవలు అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్, ఎం వి ఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆయనతో పాటు రవాణా శాఖకు చెందిన ఇతర సిబ్బంది కూడా సంఘటన స్థలంలో పాల్గొని అవసరమైన చర్యలు చేపట్టారు.డ్రైవర్ కోటి చూపిన చాకచక్యం, ధైర్య సాహసాలతో విద్యార్థులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఆయనను అభినందించారు.